**B**

SL. No. : XX

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 50 ]
Total No. of Questions : 50 ]

**CCE RF**
**CCE RR**
**Revised & Un-Revised**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L**

**Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

**(ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ & ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Fresh & Regular Repeater)**

ದಿನಾಂಕ : 21. 03. 2019 ] [ Date : 21. 03. 2019

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-30 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-30 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ] [ Max. Marks : 100

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 50 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

**TEAR HERE TO OPEN THE QUESTION PAPER**
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

**Tear here**

## భాగం - ఎ

### (గద్యము, పద్యము)

కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : $11 \times 1 = 11$

1. కల్పన తల్లిదండ్రులు ఎవరు ?
2. వాణిజ్యవేత్త ఎలాంటి వాడు ?
3. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?
4. వాతావరణానికి సంబంధించిన ఒక సామెతను తెల్పండి.
5. త్రిమూర్తుల రూపం ఎవరిలో దాగి ఉంది ?
6. మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ?
7. కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించినది ?
8. ఈర్ష్య ఎలా పుడుతుందని కర్ణుడు అన్నాడు ?
9. 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకున్న కవి ఎవరు ?
10. గోవులకు సుఖవాసమైన ప్రాంతమేది ?
11. కణ్వుడు ఎలాంటి తపస్వి ?

కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : $9 \times 2 = 18$

12. కల్పనా చావ్లా ఎక్కడ, ఏ సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది ?
13. ఉద్యోగానికి, స్వయం ఉపాధికి మధ్య తేడాలను నాల్గింటిని తెల్పండి.
14. ఉత్తరోత్తరం బలీయాలేవి ?
15. కంబారగారు ఏ, యే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?
16. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?
17. వృద్ధ మాతాపితలున్న ఇల్లు ఎలా ఉంటుంది ?
18. కర్ణుడు ఎలాంటి అనుభూతిని పొందాడు ?
19. మట్టి దివ్వె ఎందుకు నిలవదు ?
20. ధన, ధాన్య, పుత్ర, బాంధవ జనలాభంబులు దేనితో సరికావు ?

**కింది వానికి సందర్భములను వివరించండి :** 4 × 3 = 12

21. ప్రకటించి చెప్పెద బాటించి వినుడు.

22. కొలికి పూస యగుచు హంపి కొమరు మిగులు.

23. తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది.

24. గుణములే పూజా స్థానములు ప్రభూ!

**కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

25. డా॥ బోయి భీమన్న

26. శ్రీ పి.వి. చలపతిరావు

27. **కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** 1 × 4 = 4

భూషలుగావు మర్త్యులకు ..........................................
...................................................................................
...................................................................................
.............................................. నశియించునన్నియున్.

లేదా

ఆకాశంబును భూమియున్ ..........................................
...................................................................................
...................................................................................
....................................................... భక్తచింతామణీ!

28. **కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి :** 1 × 4 = 4

చులకన జలరుహ తంతువు
చులకన తృణ కణము దూది చుల్కన సుమ్మీ
యిల నెగయు ధూళి చుల్కన
చులకన మఱితల్లి లేని సుతుడు కుమారా!

లేదా

నిన్ను గని యిన్ని దినములు
చన్నిచ్చితి నేను ఋణ వశంబున నిక నీ
వెన్నడు నన్ను తలంపకు
మన్న! మమత్వమ్ము విడువుమన్న! మనమునన్

**కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :**

$2 \times 4 = 8$

29. కశ్యపుడు ఇంద్రుని ఆపద నుంచి ఎలాగట్టెక్కించాడు ?

*లేదా*

ఇంద్రుడు కృష్ణునితో వజ్రనాభుని గురించి ఏమని చెప్పాడు ?

30. నాగలోకంలో భీమునికి కల్గిన సత్కారాన్ని వివరించండి.

*లేదా*

అదృష్టవంతులకాపదలు సంపదలుగనే పరిణమించును గదా – దీనిని వివరించండి.

31. **కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :** $4 \times 1 = 4$

తెలుగు భాషలో మొదటి మూకీ సినిమా 'భీష్మ ప్రతిజ్ఞను' 1922 లో ఆర్.ఎస్. ప్రకాశ్ నిర్మించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్మించిన తొలి మూకీచిత్రం భక్త మార్కండేయ. 1926 లో పుల్లయ్య కాకినాడలో ఈ చిత్రాన్ని నిర్మించారు. తొలి తెలుగు టాకీ భక్తప్రహ్లాదను హెచ్.ఎం. రెడ్డి నిర్మించారు. 1960 నుంచి తెలుగు చలనచిత్ర పరిశ్రమ వ్యాపారస్థాయిని అందుకుంది. మద్రాసు నుంచి చలనచిత్ర పరిశ్రమ, స్టుడియోలు హైదరాబాద్‌కు తరలిరావడంతో ఈ పరిశ్రమ మరింత అభివృద్ధిచెందింది. ఇటీవలే. హైదరాబాద్‌లో నిర్మించిన రామోజీ ఫిల్మ్‌సిటీ అంతర్జాతీయ ప్రమాణాలతో దేశ విదేశీ దర్శకులను, నిర్మాతలను సైతం ఆకట్టుకుంటోంది.

*ప్రశ్నలు :*

అ) రామోజీ ఫిల్మ్‌సిటీని ఎక్కడ నిర్మించారు ?

ఆ) మొదటి మూకీ సినిమా ఏది ?

ఇ) భక్త ప్రహ్లాదను ఎవరు నిర్మించారు ?

ఈ) తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎక్కడ నుండి ఎక్కడికి తరలి వచ్చెను ?

## భాగం - బి

### (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

**కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి :** 10 × 1 = 10

32. సమర + అంగణ = సమరాంగణ — ఇది ఈ సంధియగును.

    (ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి

    (సి) వృద్ధి సంధి (డి) యణాదేశ సంధి

33. 'గజం' — దీనికి నానార్థములు

    (ఎ) కరి, ఇభం (బి) ఐరావతం, ఏనుగు

    (సి) ఏనుగు, మూడడుగులు (డి) ఏనుగు, కరి

34. 'అవని' — దీనికి పర్యాయ పదములు

    (ఎ) నభం, పుడమి (బి) ధరణి, ధరిత్రి

    (సి) ధర, నగం (డి) గగనం, భూమి

35. వలనన్, కంటెన్, పట్టెన్ — ఈ విభక్తికి ప్రత్యయాలు

    (ఎ) ద్వితీయా విభక్తి (బి) తృతీయా విభక్తి

    (సి) చతుర్థీ విభక్తి (డి) పంచమీ విభక్తి

36. రామాయణ భారతములు — ఇది ఈ సమాసమగును

    (ఎ) ద్వంద్వ సమాసం (బి) ద్విగు సమాసం

    (సి) తత్పురుష సమాసం (డి) కర్మధారయ సమాసం

37. ఆ, ఈ, ఏ లను ఇలా పిలుస్తారు

    (ఎ) వృద్ధులు (బి) పరుషములు

    (సి) గుణములు (డి) త్రికములు

38. 'చంపకమాల' వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) భ, ర, న, భ, భ, ర, వ (బి) స, భ, ర, న, మ, య, వ

(సి) న, జ, భ, జ, జ, జ, ర (డి) మ, స, జ, స, త, త, గ

39. భారతమునందలి భాగములను ఇలా పిలుస్తారు

(ఎ) స్కంధములు (బి) పర్వములు

(సి) కాండలు (డి) సర్గలు

40. జాతి, గుణ, క్రియాదులందు ఉన్నది ఉన్నట్లు వర్ణించి చెప్పే అలంకారం

(ఎ) ఉపమా (బి) ఉత్ప్రేక్ష

(సి) అతిశయోక్తి (డి) స్వభావోక్తి

41. పురము, పట్టణం, విమానం, నగరం — ఇందులో గుంపుకు చెందని పదం

(ఎ) పురం (బి) పట్టణం

(సి) విమానం (డి) నగరం

**కింది వాటికి పద సంబంధాలను రాయండి :** 4 × 1 = 4

42. ఙ, ఞ, ణ, న, మలు : అనునాసికములు :: ఇ.టి.తి లు : ......................... .

43. క్రేపు : దూడ :: పాషాణం : ......................... .

44. మునిగి : మున్గి :: నీరము : ......................... .

45. దిశ - దెస :: రాక్షసులు - : ......................... .

46. **కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము :** 1 × 3 = 3

ఎక్కడి మంత్రతంత్రముల వెక్కడి చక్రములేడపాచికల్.

47. **కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి :** 1 × 3 = 3

నల్ల కల్వల వోలె ఉల్లసిల్లెడునిరుల్

కాసారములలోన గ్రాలుగాత

## భాగం - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

48. **కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి :** $1 \times 3 = 3$

సాధనమున పనులు సమకూరు ధరలోన.

*లేదా*

దాసుని తప్పు దండముతో సరి.

49. **కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి :** $1 \times 5 = 5$

నీ ఉన్నత విద్యాభ్యాసం కోసం బదలీ పత్రం కోరుతూ ముఖ్యోపాధ్యాయునికి లేఖ.

*లేదా*

నీవు చూసిన విహార యాత్రా విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ.

50. **కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి :** $1 \times 5 = 5$

* విద్యార్థులు - క్రమశిక్షణ
* బాలకార్మిక వ్యవస్థ - నిర్మూలన
* కంప్యూటర్